CCE-II-RR/PR/NSR/NSPR(B)/999/8055

# B

ಜೂನ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 2
**JUNE 2024 EXAMINATION - 2**

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 38 ]
Total No. of Questions : 38 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**
**Code No. : 85-L**

**CCE RR/PR/ NSR/NSPR**
**Reduced Syllabus**

Question Paper Serial No.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

22. 06. 2024

Tear here

## ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ
## Subject : SOCIAL SCIENCE

**(తెలుగు మాధ్యమ / Telugu Medium)**

**(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**
**(Regular Repeater / Private Repeater / NSR / NSPR)**

ದಿನಾಂಕ : 22. 06. 2024 ] [ Date : 22. 06. 2024
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-15 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-30 ರವರೆಗೆ ] [ Time : 10-15 A.M. to 1-30 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 80 ] [ Max. Marks : 80

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 38 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి **మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు.** ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

**I.** ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకుని జవాబుతో పాటు దాని క్రమ అక్షరంతో పాటు సంపూర్ణ జవాబును రాయండి : **8 × 1 = 8**

1. దివాని అదాలత్ అను పౌర న్యాయాలయం స్థాపించినవారు

(A) కార్న్ వాలీస్

(B) వారన్ హేస్టింగ్స్

(C) వెల్లెస్లి

(D) డాల్‌హౌసి

2. రెండవ ఆంగ్లో–మైసూరు యుద్ధానికి ప్రధాన కారణం

(A) ఆంగ్లేయులు మాహెను వశపరచుకోవడం

(B) ఆంగ్లేయులు శ్రీరంగపట్టణం ఒప్పందపు షరతులను ఉల్లంఘించడం

(C) ఆంగ్లేయులు కారవార్ మరియు కోయంబత్తూర్‌లను వశపరచుకొవడం

(D) ఆంగ్లేయులు మంగళూరు ఒప్పంద షరతులను ఉల్లంఘించడం

3. భారతదేశ విదేశాంగ పద్ధతిని రూపించినవారు

(A) సర్దార్ వల్లభభాయ్ పటేల్

(B) డా. బి.ఆర్. అంబేడ్కర్

(C) మోతిలాల్ నెహ్రూ

(D) జవహర్‌లాల్ నెహ్రూ

4. భారతీయ అత్యంత పురాతన ఓడరేవు

(A) విశాఖ పట్టణం

(B) మర్మ గోవా

(C) చెన్నై

(D) నవ మంగళూరు

5. రాజ్యాంగంలోని 17వ విధి యొక్క ప్రాముఖ్యత

(A) బాలకార్మికుల నిషేధం

(B) అంటరానితనం నిషేధం

(C) నిరక్షరాస్యత నివారణ

(D) వరకట్న నిషేధం

6. నర్మదా బచావ్ ఉద్యమానికి నేతృత్వం వహించినవారు

(A) మేధా పాట్కర్

(B) సుందర్‌లాల్ బహుగుణ

(C) డా. శివరామ కారంత్

(D) శ్యామ్‌జి కృష్ణవర్మ

7. భారతీయ నిజమైన అభివృద్ధి అనగా అది గ్రామాల అభివృద్ధి అని చెప్పినవారు

(A) అమర్త్య సేన్

(B) మహాత్మా గాంధి

(C) దాదాబాయి నౌరోజి

(D) సి.ఆర్. దాస్

8. రమేష్ అను వ్యక్తికి ఐదు సంవత్సరాల కూతురు ఉంది. అతడు భవిష్యతలో ఆమె వివాహనికి డబ్బు పొదుపు చేయాలని నిర్ణయించుకున్నాడు. అలాగయితే అతడు తెరవవలసిన సరైన బ్యాంకు ఖాతా

(A) పొదుపు ఖాతా

(B) కరెంట్ ఖాతా

(C) ఆవర్తనా జమ ఖాతా

(D) నిశ్చిత టర్మ్ జమ ఖాతా

**II.** కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబులు రాయండి : **8 × 1 = 8**

9. 'సత్యార్థ ప్రకాష' అను గ్రంథ రచయిత ఎవరు ?

10. ఫ్రాన్సిస్కో–డి–ఆల్మెడ నీలి నీటి పద్ధతిని ఎందుకు అమల్లోకి తెచ్చాడు ?

11. సామాజిక స్తరీకరణం ఎలా ఏర్పడింది ?

12. మతతత్వం అనగానేమి ?

13. ముంబైని 'భారతీయ మ్యాంచెస్టర్' గా పిలువబడింది. ఎందుకు ?

14. మార్చి నుండి మే అవధిలో భారతదేశ ఉష్ణోగ్రత ఎక్కువ ఎందుకు ?

15. అధికార వికేంద్రీకరణం అనగానేమి ?

16. భారతీయ రిజర్వ్ బ్యాంకును బ్యాంకుల బ్యాంక్ అని ఎందుకు పిలుస్తారు ?

**III.** కింది ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యములో జవాబులు రాయండి : **8 × 2 = 16**

17. భారతదేశ విదేశాంగ పద్ధతి యొక్క ఉద్దేశాలేవి ?

*లేదా*

నిరుద్యోగ సమస్యకు కారణాలేవి ?

18. అప్పికో ఉద్యమం గురించి వివరించండి.

*లేదా*

సామాజిక స్తర విన్యాసపు వివిధ రూపాలను వివరించండి.

19. మొదటి ప్రపంచ యుద్ధ పరిణామాలేవి ?

20. జునాగఢ్ సంస్థానం భారతదేశ కూటమిలో ఎలా విలీనమైంది ?

21. ఇటీవలి సంవత్సరాలలో మట్టికోత అధికమైంది. ఎందుకు ?

22. భారతదేశంలో నీటిపారుదల వ్యవస్థ చాలా అవసరం. ఎందుకు ?

23. దేశాభివృద్ధిని కొలవడానికి తలసరి ఆదాయం నిజమైన కొలమానం కాదు. ఎందుకు ?

24. ప్రతి సంవత్సరం మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా ఆచరించబడుతోంది. ఎందుకు ?

**IV. కింది ప్రశ్నలకు ఆరు వాక్యములో జవాబులు రాయండి : 9 × 3 = 27**

25. కిత్తూరు చెన్నమ్మతో పాటు సంగొళ్ళి రాయణ్ణగారి పేరు ఆదర్శప్రాయం అనిపించింది. ఎలా ?

***లేదా***

భారతీయ సామాజిక సంస్కరణలలో రాజారామ్ మోహన్‌రాయ్‌గారి పాత్ర స్మరణీయమైనది. సమర్థించండి.

26. భారతదేశంలో అనుసరించబడు వ్యవసాయ పద్ధతులను పట్టీ చేయండి.

***లేదా***

భారతీయ పారిశ్రామిక మండలాలను పట్టీ చేయండి.

27. గ్రామాభివృద్ధిలో పంచాయతిరాజ్ సంస్థలు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. దృఢీకరించండి.

**లేదా**

మహిళా స్వయం సహాయ సంఘాలు మహిళా సబలీకరణానికి పూరకంగా ఉన్నాయి. వివరించండి.

28. బ్యాంకులు నిర్వహించు (నిర్వహించెడి) కార్యలేవి ?

**లేదా**

బ్యాంకుల లక్షణాలేవి ?

29. సహాయ నిరాకరణోద్యమం యొక్క ప్రధాన కార్యక్రమాలేవి ?

30. భారతదేశానికి నూతన జలమార్గాన్ని కనుగొనడానికి కారణమైన అంశాలేవి ?

31. రష్యా భారతదేశానికి చాలా సందర్భాలలో సహకరిస్తూ వచ్చింది. ఎలా ?

32. సంఘటిత రంగంలోని కార్మికులకు గల సౌకర్యాలేవి ?

33. భారతదేశంలో అడవుల సంరక్షణా విధానాలను వివరించండి.

**V. కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యములో జవాబులు రాయండి : 4 × 4 = 16**

34. భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో అతివాదుల పాత్రను వివరించండి.

*లేదా*

భారతదేశంలో ఆంగ్ల విద్య పరిణామాలను వివరించండి.

35. భారతీయ ప్రథమ సంగ్రామం అనేక కారణాల వలన విఫలమైంది. వివరించండి.

36. మహిళల హోదాను ఉత్తమ పరచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

37. భూకంపాలకు కారణాలు మరియు వాటి పరిణామాలను తెల్పండి.

**VI.** 38. **భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి :** **1 + 4 = 5**

a) కాండ్లా

b) కొంకణ్ తీరం

c) హిరాకుడ్ పథకం

d) అమృత్‌సర్

***అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య 38 కు బదులుగా)***

వివిధోద్దేశ నదీలోయ పథకాల ముఖ్య ఉద్దేశాలు తెల్పండి. **5**

DO NOT WRITE ANYTHING HERE